## ఎన్నికలు స్వేచ్ఛగా నిర్వహించేందుకు చర్యలు

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ




3లో..


# సూర్య ఎన్టీఆర్ - కృష్ణా

గురువారం 18 ఏప్రిల్ 2024 పేజీలు 8


తోట త్రిమూర్తులుకు 18 నెలల జైలు శిక్ష పడటం

# హర్షణీయం

**-న్యాయమే గెలుస్తుందనడానికి ఈ తీర్పే నిదర్శనం**
**-ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరా సౌమ్య**

నందిగామ , ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన దళిత యువకుల శిరోముండనం కేసుకు సంబంధించి ఎట్టకేలకు తీర్పు విడుదలైంది. ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్సీ, మండపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులకు విశాఖపట్నం ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. ఈ కేసులో వైసీపీ ఎమ్మెల్సీకి 18 నెలల జైలు శిక్ష విధిస్తూ



న్యాయమూర్తి తీర్పునిచ్చారు. ఈ విషయంపై నందిగామ నియోజకవర్గ ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య కీలక వ్యాఖ్యలు చేశారు. 1996లో నేరం చేసిన తోట త్రిమూర్తులకు నేడు శిక్ష పడిందని చెప్పారు. వైఎస్ఆర్సీపీ దళిత ద్రోహుల పార్టీ అని మరోసారి రుజువు అయ్యిందన్నారు. ?జగన్ మోహన్ రెడ్డి దళితులను అవమానించిన వారికి ఆశ్రయం ఇస్తున్నారని మండిపడ్డారు. 'నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ ప్రతి వేదికపై ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎనలేని ప్రేమ ఒలకబోస్తున్నారు. నాడు దళితుడిని చంపిన అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లే చేసి మళ్లీ పార్టీలోకి తెచ్చుకున్నాడు. జగన్ రెడ్డి నడుపుతున్న ప్రభుత్వంలోనే దళితులపై దాడులు ఎక్కువ అయ్యాయి. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీలకు తరువాయి 2లో..

అంగరంగ వైభవంగా

# రాములోరి కళ్యాణం!

-తెల్లవారిజామునుండే దేవాలయాలకు భక్తులు పయనం - వాడవాడలా ఘనంగా జరిగిన సీతారాముల కళ్యాణాలు



వార్తలు లోపలి పేజీల్లో

# పేదలకు-చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు

- **12వ వార్డులో 21వ రోజు గడప గడపకు ఎమ్మెల్యే**
- **కొడాలి నాని ఎన్నికల ప్రచారం**

గుడివాడ, మేజర్ న్యూస్: గుడివాడ పట్టణంలోని 12వ వార్డులో ఎమ్మెల్యే కొడాలి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓల్డ్ బైపాస్ రోడ్డులో వైఎస్ఆర్సీపీ శ్రేణులు, ప్రజానీకం గజ మాలలతో ఎమ్మెల్యే నానికు ఘన స్వాగతం పలికి ముస్లిం సాంప్రదాయం ప్రకారం సత్కరించారు. పార్టీ శ్రేణులు వార్డు ప్రజలతో కలిసి ఎమ్మెల్యే నాని గడపగడపకు ప్రచారాన్ని



నిర్వహించారు. కొడాలి నానికి వీధి వీధినా మంగళ హారతులతో మహిళా సోదరీమణులు స్వాగతం పలు కగా, పూల మాలలతో వార్డు ప్రజలు సత్కరించారు. మైనార్టీలు అత్యధికంగా నివసించే 12వ వార్డులోని మైనార్టీ



సోదరీమణులు తమ సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే నానికి ఆశీస్సులు అందజేశారు. వార్డులోని పవిత్ర జెండాలు చెట్టు వద్ద మత గురువులతో కలిసి ఎమ్మెల్యే కొడాలి నాని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని మాట్లాడుతూ మాట్లాడుతూ మైనార్టీ సోదరుల వార్డులో నిర్వహిస్తున్న ప్రచారంలో వీధి వీధినా సోదరులు చూపుతున్న ఆదరణను ఎన్నటికీ మర్చిపోలేనని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. ఇవి జగన్‌కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావని పేదలకు చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలన్నారు ఎన్నికల్లో జగన్ పేదల పక్షమని కొడాలి నాని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో మీరు ఏ దారిలో నడవాలని ఎన్నికలు నిర్ణయిస్తాయని ప్రజలందరూ సీఎం జగన్ నాయకత్వానికి మద్దతుగా నిలవాలని కొడాలి నాని పిలుపునిచ్చారు. సీఎం జగన్‌కు ఓటేస్తే ఈ మంచి అంతా కొనసాగుతుందనీ, చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నింటికీ ముగింపు పలుకుతారని తరువాయి 2లో..

అప్పుడు దళిత యువకుడు..
ఇప్పుడు బిసి యువకులు జగన్ డ్రామాలకి

# బలిపశువులు

**-టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)**
**-ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం**
**-గులకరాయి దాడి కేసులో వడ్డెర యువకులు అక్రమ అరెస్ట్**
**-అక్రమ అరెస్ట్ ను ఖండించిన శివనాథ్, కొమ్మారెడ్డి పట్టాభి రాము**
**-పోలీసుల తీరుపై అనుమానులు**
**-టిడిపి నాయకుల్ని ఇరిక్కించేందుకు ప్రయత్నాలు**
**-పోలీసులు ఈ నాటకంలో ప్రాతధారులు కావొద్దు**
**-అధికారంలో రాగానే ఈ ఘటనపై సిబిఐ విచారణ**
**-సీపీ కాంతి రాణా టాటాను ప్రశ్నించిన పట్టాభి**

విజయవాడ : జగన్ గులకరాయి డ్రామాలో బిసి సామాజిక వర్గానికి చెందిన వడ్డెర యువకుల్ని బలిపశువులు చేయాలనుకుం తరువాయి 2లో..






## టిడిపిలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించిన సౌమ్య

నందిగామ, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్: పట్టణం లోని 7, 9 వార్డులకు



చెందిన వైసీపీ కుటుంబాలు, రైతుపేట ముఠా మండవ పిచ్చయ్య, మువ్వా శేషగిరిరావు, కొమ్ము ప్రసాద్ (సిమెంటు కొట్టు) ల నేతృత్వంలో బుధవారం వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి.కండువా కప్పి పార్టీలోకి సాధారంగా పట్టణ తెలుగుదేశం పార్టీనేతలు, కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య ఆహ్వానించారు.జగన్ పాలనపై ప్రజలకు నమ్మకం పోయింది.మొండితోక వసూల్ బ్రదర్స్ అసమర్ధత, చేతగానితనం వల్ల ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొట్టుముక్కల గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు

కంచికచర్ల ఏప్రిల్ 17 మేజర్ న్యూస్:వేసవికాలంలో ఎండ తీవ్రతలు పెరగడంతో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయి అని గ్రామ పార్టీ అధ్యక్షుడు గోగినేని అమర్నాథ్



పేర్కొన్నారు బుధవారంకంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామంలో శివాలయం, వేణుగోపాలస్వామి సెంటర్లో గ్రామ ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుల్లి మల్లి రాజకుమార్ ,మాజీ సర్పంచ్ గుదే రంగారావు ,సచివాలయ ఇంచార్జ్ ఫణీంద్ర వార్డు నెంబర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



(మొదటిపేజీ తరువాయి)

## మధ్య జరుగుతున్న ఎన్నికలు

కొడాలి నాని స్పష్టం చేశారు. ప్రజలందరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై నొక్కి ఎమ్మెల్యేగా తనని, ఎంపీగా సింహాద్రి చంద్రశేఖర్ ను



గెలిపించాలని కొడాలి నాని విజ్ఞప్తి చేశారు. గుడివాడ నియోజకవర్గ పరిధిలో గుడివాడ టౌన్, రూరల్, గుడ్లవల్లేరు మండలాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ విభాగాల నాయకులు, కొడాలి నాని అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజానీకం పాల్గొన్నారు.

## తోట త్రిమూర్తులుకు 18 నెలల జైలు శిక్ష

రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు ఎంతోమంది దళితబిడ్డలు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేసారు. దాహంవేసి మంచినీళ్లు అడిగితే సభ్యసమాజం తలదించుకునేలా మూత్రంపోసి అవమానించారని ఈసందర్భంగా గుర్తుచేసారు. ముఖ్యమంత్రి జగన్ కు ఏమాత్రం మనస్సాక్షి ఉన్నా ఈ అమానవీయ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## జగన్ డ్రామాలకి బలిపశువులు

టున్నారు. వైసిపి నాయకులకి పోలీసులు వత్తాసు పలుకుతున్నారు. రోడ్ షోలో జెండా పట్టుకుని నిలబడితే మూడొందలు ఇస్తామంటే వెళ్లిన పదిమంది వడ్డెర యువకుల్ని పోలీసులు తీసుకెళ్లారు..వారి ఆచూకీ ఇంతవరకు ఆ యువకుల తల్లిదండ్రులకి తెలియదు..జగన్ గత ఎన్నికల్లో దళితుడైె కోడికత్తి శ్రీనుని బలిపశువు చేశాడు. ఇప్పుడు బిసి యువకుల్ని బలిపశువులు చేయటానికి సిద్దపడ్డాడని టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) మండిపడ్డారు. గురునానక్ కాలనీ ఎన్టీఆర్ భవన్ విజయవాడ పార్లమెంట్ కార్యాలయంలో బుధవారం జగన్ పై గులక రాయి దాడి విషయం బిసి వర్గానికి చెందిన వడ్డెర యువకుల్ని అక్రమంగా పోలీసులు అరెస్ట్ చేసిన విషయంపై కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్, రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు దూండీ రాకేష్, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు పాల్గొన్నారు.

కేశినేని శివనాథ్ మాట్లాడుతూ జగన్ నా బిసిలు, నా ఎస్సీ, నా ఎస్టీ బిడ్డలంటూ తను అధికారంలోకి వచ్చేందుకు వారిని బలిపశువులుగా వాడుకుంటున్నాడన్నారు. జగన్ కి అధికారం దాహానికి బడుగు బలహీన వర్గాల ప్రజలు బలైవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గులకరాయి దాడి కేసులో వడ్డెర యువకుల్నే కాదు...తెలుగుదేశం నాయకుల్ని కూడా ఇరిక్కించాలనే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. కొంతమంది పోలీసులు జగన్ కి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై డిజిపి నిజాయితీగా, నిష్పక్షపాతం గా వ్యవహరించి నిజాలు వెలికితీయాలని కోరారు. అలాగే పోలీసుల వైఖరి, వైసిపి నాయకుల తీరు గురించి ఎన్నికల కమీషన్ తోపాటు గవర్నర్ దృష్టికి తీసుకువెళతామన్నారు. ఈ గులకరాయి దాడి కేసులో పోలీసులు వడ్డెర యువకులపై , తెలుగుదేశం నాయకులపై అక్రమ కేసులు పెట్టకుండా చూడాలని ఎన్నికల కమిషన్ ను కోరతామన్నారు..జగన్ బిసి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి...వడ్డెర యువకుల్ని ఇరక్కించాలనుకోవటం అన్యాయం అన్నారు. ఆ వడ్డెర యువకుల ఆచూకీ తెలియాలి..వారిని చిత్ర హింసలకు గురి చేయటం ఆపాలి... పోలీసులు నిజాయితీగా వ్యవహరించి గులక రాయి దాడి విషయంలో నిజం వెలికితీయాలని డిమాండ్ చేశారు. జగన్ డ్రామాలు ప్రజలకు అర్ధమైయాయి. ఎన్ని డ్రామాలు ఆడినా ప్రజలు నమ్మటానికి సిద్దంగా లేరన్నారు. జరగబోయే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించి...తాడేపల్లి ప్యాలెస్ గొడలు బద్దలు కొట్టడానికి సిద్ధంగా వున్నారని తెలియజేశారు.

అనంతరం టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ జగన్ ఎన్నికల్లో ఓడిపోతానని తెలిసి సానుభూతి కోసం...ఓట్లు దండుకునేందుకు కుట్రలో భాగంగా ఈ డ్రామాలు ఆడుతున్నాడని మండిపడ్డారు. 2019 ఎన్నికల్లో విశాఖపట్టణం ఎయిర్ ఫోర్ట్ లో కోడికత్తి డ్రామాకి అంకుర్పారణ జరిగింది. ఈ దాడికి సంబంధించి దళిత బిడ్డ శ్రీనుని బలిపశువును చేశాడు. తనపై హత్యాయత్నం జరిగిందంటూ గగ్గోలు పెట్టిన జగన్..అధికారంలో వచ్చిన తర్వాత ఎందుకు విచారణ చేపట్టలేదు. జగన్ డ్రామా ఆడాడు కాబట్టే ఐదేళ్లుగా కోర్టుకి రావటం లేదు.

. శ్రీను దాడి చేసి వుంటే ఆ విషయం కోర్టులో చెబితే శిక్ష పడుతుంది కదా? ఆ పని జగన్ ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. జగన్ దయవల్ల రెండుసార్లు రాజమండ్రి సెంట్రల్ జైలుకి వెళ్లినప్పుడు కోడి కత్తి శ్రీను తనని కలిసి అన్యాయంగా ఈ కేసులో ఇరిక్కించారని చెప్పినట్లు తెలియజేశారు.

జగన్ పదవుల కోసం...అధికారం కోసం ఎవరోఒకర్ని బలి చేయటం అలవాటుగా మారింది...ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు జగన్ కి లోకువగా, చులకనగా కనిపిస్తున్నారు. అందుకే జగన్ ఆడే డ్రామాలకి వారిని బలవంతంగా బలిపశువులుగా మార్చటం ఒక అలవాటగా మారిందన్నారు.. బడుగు బలహీన వర్గాల ప్రజలకి జగన్ తీరు అర్ధమైంది. ఇలా బడుగు బలహీన వర్గాల ప్రజలను తన డ్రామాల కోసం బలిచేస్తుంటే టిడిపి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.

జూన్ నెల నుంచి జగన్ ఇంటికే పరిమితం కానున్నాడు.. కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రానుంది. చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జగన్ డ్రామాలపై సిబిఐ ఎంక్వైయిరీ వుంటుందన్నారు. అందరి సంగతి అప్పుడు తప్పక తెలుస్తామని హెచ్చరించారు. దయచేసి పోలీసులు జగన్ ఆడే నాటకంలో పాత్రదారులు కావదని సూచించారు. రేపు జరగబోయే విచారణలో దోషులు గా మిగులుతారని చెప్పారు. అక్రమ అరెస్ట్ చేసిన వడ్డెర యువకుల ఆచూకీ తెలియదు..వారిని చిత్ర హింసలకు గురి చేస్తున్నారు. పైగా బొండ ఉమామహేశ్వరరావు ను ఈ కేసులో ఇరిక్కించేందుకు కుట్ర జరుగుతుందన్నారు.

విజయవాడ సిపి కాంతి రాణా టాటా గులకరాయి దాడి ఘటన పై చెప్పే విషయాలు చాలా హాస్యస్పదంగా వున్నాయన్నారు. అరచేతి సైజ్ వున్న రాయి తగిలిందన్నారు. మరి రాయి మాత్రం కనిపించ లేదు.. ఆ రాయి ఏమైనా ఫ్లాయింగ్ సాసరా? జంపింగ్ స్టోనా? జగన్ కి తగిలి, ఆ తర్వాత వెల్లంపల్లికి తగిలి కనిపించకుండా పోవటానికి అని ప్రశ్నించారు.

సిఎం సెక్యూరిటీగా 1480 మంది బందోబస్త్ గా వున్నారు. ,250 మంది పోలీసులు వారు,200 ట్రాఫిక్ సిబ్బంది...ఏపీ ఎస్పీ నుంచి నాలుగు ప్లాటూన్లతోపాటు ఆక్టోపస్, సీఎం భద్రత కూడా ఉంది. ఇంతమంది ఉండగా కూడా ముఖ్యమంత్రి పై దాడి ఎలా జరిగిందనే విషయం పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. చీకటి పడిన కారణంగా బస్సు పైకి రాలేకపోతున్నారని ప్రకటించిన సెక్యూరిటీ వాళ్లు..జగన్ ని బస్సు పైకి చీకట్లో ఎందుకు పంపించారని అనుమానం వ్యక్తం చేశారు. పైగా నిందితుడ్ని పట్టించిన వారికి రెండు లక్షల రూపాయల బహుమానం అంటూ ప్రకటించారు.

ఈ బహుమానం అందుకోవటం కోసమే జగన్ కి ఊడిగం చేసే కొంతమంది పోలీసులు జగన్ పర్సనల్ సర్వీస్ ఈ బహుమానం అందుకోవటం కోసమే బిసి బిడ్డలను బలిపశువులుగా చూపిస్తున్నారనే అనుమానం కలగచేస్తుం దన్నారు. విజయవాడలో ఉసరవెల్లి వెల్లంపల్లి, కోవర్ట్ నాని ఇద్దరు ఈ నాటకానికి స్క్రీన్ ప్లే అందించారు. మీరు మీ నాయకుడు ఎన్ని డ్రామాలు ఆడినా ఓటమి తప్పదు.జగన్ ఇంటికి వెళతాడు...చంద్రబాబు ముఖ్య మంత్రిగా అసెంబ్లీ వెళతాడు...కేశినేని శివనాథ్ ఎంపి గా గెలిచి పార్లమెంట్ కి వెళతారని చెప్పారు.

ఇక రాష్ట్ర వాణిజ్య విభాగ అధ్యక్షుడు దూండీ రాకేష్జ గన్ నాటకాలకు అడ్డు ఆపు లేకుండా పోయిందన్నారు. జగన్ పై దాడి జరిగితే బస్సు అక్కడే ఆపి...విచారణ చేయకుండా..బస్సు యాత్రను ముందుకు ఎందుకు కొనసా గించారని ప్రశ్నించారు. అయేషా మీరా కేసులో సత్యంబాబు కి ఏమైందో.. ఇప్పుడు వీళ్ళ పరిస్థితి అలా చేయటానికి వైసిపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. గులకరాయి డ్రామాకి సంబంధించి నిజనిజాలు రేపు సాయంత్రం లోపు బయటపెడతానని చెప్పారు.

ఇక టిఎన్.టి.యు.సి రాష్ట్ర అధ్యక్షుడు గొట్టుముక్కల రఘురామరాజు మాట్లా డుతూ వెల్లంపల్లి, కేశినేని నాని రాజకీయ లబ్ది కోసం జగన్ తో ఈ డ్రామా ఆడించి..ఇప్పుడు అమయాకుల్ని బలి చేయాలనుకుంటున్నారని మండిపడ్డారు.

## సౌమ్య సమక్షంలో చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు

నందిగామ, ఏప్రిల్ 17,మేజర్ న్యూస్: పూజిత హాస్పిటల్ అధినేత, టిడిపి సీనియర్ నాయకులు రాటకొండ చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. హనుమంతుపాలెం గ్రామ పార్టీ ఆధ్వర్యంలో కాకాని నగర్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా హనుమంతుపాలెం గ్రామం నుండి టిడిపి శ్రేణులు భారీ ర్యాలీగా విచ్చేసి చంద్రశేఖర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వివిధ హోదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలు స్వేచ్ఛగా నిర్వహించేందుకు చర్యలు

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. కలెక్టర్ బుధవారం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, డిఆర్వో కె. చంద్రశేఖర రావులతో కలిసి కలెక్టరేట్ ఎన్నికల విభాగం మీడియా సెంటర్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024 సంబంధించి ఈనెల 18వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్ జారి చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు (ప్రభుత్వ సెలవు దినాలు మినహా) ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈనెల 26వ తేదీన నామినేషన్ల స్క్రూటీని, 29వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు అన్నారు. మే 13వ తేదీన ఉదయం 7 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు పోలింగ్, జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. పార్లమెంటుకు ఫారం-2 ఎ, అసెంబ్లీకి ఫారం-2 బి లో నామినేషన్లు దాఖలు చేయవలసి ఉంటుందని, ఫారం 26 లో అఫిడవిట్ సమర్పించాలని, అఫిడవిట్లో అన్ని కాలమ్స్ నింపాలని తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గానికి పోటీచేయు జనరల్ అభ్యర్థులు?. 25,000/- , అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేయు జనరల్ అభ్యర్థులు 10,000/- రూపాయలు డిపాజిట్ చెల్లించవలసి ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పార్లమెంటుకు ?.12,500/-, అసెంబ్లీకి ? 5,000/-రూపాయలు డిపాజిట్ చెల్లించాలని,




వీరు కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలన్నారు. రిజర్వు నియోజకవర్గానికి పోటీ చేయు అభ్యర్థులు కుల ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే అభ్యర్థులు కొత్తగా బ్యాంకు ఎకౌంటు తెరచి, వివరాలు సమర్పించాలని, అన్ని ఎన్నికల ఖర్చులు ఈ ఎకౌంటు ద్వారా చేయాలన్నారు. నామినేషన్ పత్రాలలో గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థులు తమను బలపరిచే ఒకరి సంతకం, ఇతరులు, ఇండిపెండెంట్ లు 10 మంది బలపరిచే వారి సంతకాలు తప్పనిసరి అన్నారు. మచిలీపట్నం పార్లమెంటు నియోజకవర్గానికి కలెక్టరేట్లో రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వారి చాంబర్, మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి రిటర్నింగ్ అధికారి, బందర్ ఆర్డీవో కార్యాలయంలో, పెడన తాసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వారి చాంబర్, అవనిగడ్డ తాసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వారి చాంబర్, పామర్రు తాసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వారి చాంబర్, పెనమలూరు తాసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వారి చాంబర్, గన్నవరం తాసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వారి చాంబర్, గుడివాడ ఆర్డిఓ కార్యాలయం రిటర్నింగ్ అధికారి వారి చాంబర్ లలో నామినేషన్లు దాఖలు చేయవచ్చు అన్నారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షించి, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా డి.ఎస్.పి. స్థాయిలో, మచిలీపట్నం పార్లమెంట్ కి ఏఎస్పి స్థాయిలో పోలీసు అధికారులను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో మూడు కంపెనీల కేంద్ర భద్రతా బలగాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో అదనపు భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# పొత్తు పార్టీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు

## ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు

నందిగామ, ఏప్రిల్ 17,,మేజర్ న్యూస్: పట్టణంలో నెహ్రూ నగర్ ఏరియాలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రతి గడపకు తిరుగుతూ,ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలోఎమ్మెల్యేగా నా ఐదేళ్ల పదవీకాలంలో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా, ముఖ్యంగా గత నందిగామను - ప్రస్తుత నందిగామను పోల్చుకుంటే ఎంత అభివృద్ధి జరిగిందో స్పష్టంగా కనబడుతుంది.నందిగామకు రెవిన్యూ డివిజన్ సాధించాం.. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, వంద పడకల ఆసుపత్రి మంజూరు, రూ.1.30 కోట్లతో శివాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కేంద్రీయ విద్యాలయం మంజూరు, నగర పంచాయతీ నుండి మున్సిపాలిటీగా అప్ గ్రేడేషన్, అనాసాగరం- డివిఆర్ కాలనీలలో వైయస్సార్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసాము.బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని అత్యాధునికంగా అభివృద్ధి చేశాం,నిరుపేదల సొంతింటి కల సాకారం చేసే విధంగా పట్టణ పరిధిలో 3 లే అవుట్లలో ఇల్లు లేని పేదలకు 2250 మందికి ఉచితంగా ఇళ్ల పట్టాలు అందజేశాం.. నాడు -నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశాం అన్నారు.నాకు ఓటేయండి మీకు మంచి చేస్తాను అని.. గత రాజకీయ పార్టీల నాయకుల మాదిరిగా కాకుండా నేను మీకు మంచి చేశాను, చేస్తూనే



ఉంటాను.నేను మీకు మంచి చేశాను అని పూర్తిగా నమ్మితేనే నన్ను ఆశీర్వదించండి అని కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కాపా వంశీయుల అద్వర్యంలో 3వేల మందికి అన్న వితరణ

నందిగామ, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వారి అలయంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



నిర్వహించారు.భద్రచలంలో శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.కాపావంశీయులు నిర్మించిన శ్రీ అన్నపూర్ణా సమేత శ్రీ రామలిగేశ్వర స్వామివారి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి.గోవిద స్వామి వారి మఠంలో రామ భక్తులకు కాపా వంశీయులు పెద్ద ఏత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.సూమారు 3వేల మందికి పైగా అన్నదానం చేసినట్లు కాపా కృష్ణప్రసాద్, కాకతీయ విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్, ప్రముఖ హోమియో వైద్యులు డాక్టర్ భాను ప్రసాద్ లు తెలిపారు.శ్రీరామ నవమి సందర్భంగా గోవింద స్వామి మఠంలోని స్థలాన్ని భక్తుల సౌకర్యార్థం ఉచితంగా వినియోగించుకునేందుకు ఇచ్చామని ,తమ పూర్వికులు 100సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ అన్నపూర్ణా సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించడం తమ అదృష్ణమని కాపా వంశీయులు వివరించారు.

# టిడిపిని వీడి వైసీపీలో చేరికలు

జగ్గయ్యపేట, ఏప్రిల్ 17, మండలంలోని గౌరవరం గ్రామానికి చెందిన కనపర్తి ఏసుపదం, కనపర్తి బుజ్జి, కనపర్తి ప్రభాస్ దారుమాళ్ళ రాజేష్ లు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీని వీడి ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఉదయభాను వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి



ఆహ్వానించారు.అనంతరం గౌరవరం గ్రామానికి చెందిన కత్తుల రమేష్, ఆదూరి లక్ష్మణరావు, కత్తుల ఇజ్రాయిల్, గజ్జల బుజ్జి ఇటీవల కొన్ని కారణాల తో వైసీపీ నుండి టిడిపిలోకి చేరారు. అక్కడ ఇమడలేక ఉదయభాను సమక్షంలో తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధిలో ముందు ఉంచారని దేశంలో ఎక్కడా లేనివిధంగా సుపరిపాలన అందించారని జగనన్న పాలనలో అన్ని వర్గాల వారు సుఖ సంతోషాలతో ఉన్నారని తిరిగి మీరందరూ జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాడవాడలా వైభవంగా రాములోరి కల్యాణం

జగ్గయ్యపేట, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్: పట్టణంలోని కోదాడ రోడ్డులో వైదేహి అపార్ట్మెంట్ లో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు భరద్వాజ రాములోరి కళ్యాణాన్ని శాస్త్రోత్తంగా



నిర్వహించారు. కళ్యాణం పీటలమీద కూర్చున్న దంపతులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు పానకం, వడపప్పు, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ కమిటీ ప్రెసిడెంట్ బి. నాగేశ్వరరావు, ఎం, చిన్న ఈశ్వరయ్య, జి. వెంకట్ కిరణ్, బియ్యాల రామారావు, పివిడిఎల్ నరసింహారావు, మూర్తి, శ్రీహరి, రాచర్ల రమేష్, రాజు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ బీసీ సంఘం అధ్యక్షులుగా

# దువ్వల, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాకర్ల

జగ్గయ్యపేట, ఏప్రిల్ 17, జగ్గయ్యపేట పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా దువ్వల రామకృష్ణ, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాకర్ల లక్ష్మీనారాయణ నియామకం. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య వీరిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను రామకృష్ణ కు, లక్ష్మీనారాయణకు, నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ, లక్ష్మీనారాయణ లు ఆర్ కృష్ణయ్యకు, ఉదయభానుకు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైసీపీ పట్టణ అధ్యక్షులు ఆకుల బాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరు చిన్న, వైసీపీ నాయకులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# నందివాడ మండల గ్రామాల్లో వెనిగండ్ల రాము ఎన్నికల ప్రచారం

**– బండివాని గూడెం, గోపాలపురం, గొంగళ్ళమూడి గ్రామాల్లో బ్రహ్మారథం పట్టి అపూర్వ స్వాగతం పలికిన ప్రజలు**

గుడివాడ, సూర్య న్యూస్:నందివాడ మండలంలో టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము మంగళవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ



నాయకులు, కార్యకర్తలతో కలిసి బండివానిగూడెం, గోపాలపురం, గొంగళ్ళమూడి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన వెనిగండ్ల రాముకు ఆయా గ్రామాల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టి అపూర్వ స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ, చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు తదితర పార్టీ శ్రేణులతో కలిసి గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని రాము నిర్వహించారు. వెనిగండ్ల రాము మాట్లాడుతూ తెదేపా అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి చేసి చూపిస్తుందన్నారు. ఎమ్మెల్యే కొడాలి నాని గుడివాడలో అభివృద్ధిని పూర్తిగా గంగలో కలిపేశారన్నారు. రహదారులు అధ్వానంగా తయారై ప్రమాదాల్లో అమాయక ప్రజలు మృత్యువాత పడుతున్నా పాలకులు స్పందించడం లేదన్నారు. ఏ గ్రామం ఏ వార్డుకు వెళ్లినా టీడీపీ హయంలో నిర్మించిన రోడ్లు, జరిగిన అభివృద్ధే నేటికీ దర్శనమిస్తుందన్నారు. ఐదేళ్లపాటు పేకాటలు, కాసినోలు, మట్టి దోపిడి, రియల్ ఎస్టేట్ మాఫియాలతో దోచుకోవడం దాచుకోవడం తప్ప – ప్రజల కోసం నాని చేసిందేంలేదన్నారు. మన



అభివృద్ధిని మనమే సాధించుకోవాలంటే, ప్రజలందరూ చంద్రబాబుకు మద్దతుగా నిలవాలన్నారు. ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా



తనని, గ్లాస్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా వల్లభనేని బాలశౌరిని గెలిపించాలని శిరస్సు వంచి ప్రార్థిస్తున్నాని ఓటర్లని కోరారు. గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరాముని అనుగ్రహంతో అందరూ విజయం సాధించాలి:తంగిరాల సౌమ్య

నందిగామ, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్:శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల విందుగా జరిగింది. ఆకాశమంత పందిరి భూదేవంత అరుగుపై.. మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛరణలు, భక్తుల జయజయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు సీతారాముల కల్యాణం



నందిగామ పట్టణంలో వైభవంగా జరిగింది. ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థి తంగిరాల సౌమ్య శ్రీరాముని జన్మదిన వేడుక 'శ్రీరామనవమి'ని బుధవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నందిగామ పట్టణంలో ఆయా ప్రాంతాల్లోని ఆలయాల్లో సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కల్యాణ వేడుకలకు ఆలయాల కమిటీల నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తుల కోసం చలువ పందిళ్లు నిర్మించారు.నందిగామ గాంధీసెంటర్ లో శ్రీ గణపతి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 13వ శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో ఆమె పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. చలువ పందిళ్ళు, మార్కెట్ సెంటర్లోని రామాలయం, 15, 18వ వార్డుల్లో శ్రీరామ నవమి వేడుకల్లో



పాల్గొన్నారు. శ్రీరామును అనుగ్రహంతో అందరూ విజయం సాధించాలన ఆమె ఆకాంక్షించారు.

# వాడవాడలా సీతారాముల కళ్యాణం

కంచికచర్ల ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ మండల కేంద్రంలోనూ మండలంలోని గ్రామాల్లో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవం గా జరిగింది శ్రీరామనవమి సందర్భంగా బుధవారం స్థానిక రామాలయంలోనూ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నెహ్రూ బంకు సెంటర్లో స్వామివార్ల కళ్యాణం





అత్యంత ఘనంగా నిర్వహించారు అనేక దంపతులు పీట్ల మీద కూర్చొని కళ్యాణ మహోత్సవాన్ని జరిపారు భక్తులు విశేషంగా పాల్గొని పూజలు నిర్వహించారు కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం దగ్గర నెహ్రూ సెంటర్లో భారీగా అన్నదానం జరిపారు కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలుగుదేశం పార్టీలో చేరిన నన్నపనేని

కంచికచర్ల ఏప్రిల్ 17 మేజర్ న్యూస్ పాత్రికేయ వృత్తిలో ఉన్న నన్నపనేని సాంబశివరావు బుధవారం తెలుగుదేశం పార్టీ లో తన అనుచర గణంతో చేరారు స్థానిక దేశం పార్టీ కార్యాలయంలో నందిగామ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య పార్లమెంట్ అభ్యర్థి



కేసినేని చిన్ని లు ఆయన్ని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు ఈ సందర్భంగా నన్నపనేని మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు గుర్రం రామకృష్ణ గుప్తారత్నం లక్ష్మణరావు ఆర్ఎస్ ప్రసాద్ గుట్ట ఓంకార్ పట్టణ దేశం పార్టీ అధ్యక్షుడు వేమ వెంకటరావు నంబూరు నాగేశ్వరావు పేరకలపాడు సర్పంచ్ మన్నేసాత్విక షేక్ మస్తాన్ దేశం కనకరత్నం షేక్ రఫీ బర్రె శంకరరావు బర్రె వాసు జనసేన నాయకులు తోట ఓంకార్ నాయిని సతీష్ దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు

నందిగామ, ఏప్రిల్ 17, మేజర్ న్యూస్: పట్టణంలో శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు.



రామాలయంలో, గాంధీ సెంటర్ – కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన చలువ పందిళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యేని సత్కరించి వేద ఆశీర్వచనాలు అర్చకులు అందజేశారు.శ్రీరాములవారి కరుణాకటాక్షలతో.ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని నందిగామ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవవిమహోత్సవం

మచిలీపట్నం, మేజర్న్యూస్ : శ్రీరామనవమి మహోత్సవాల్లో మచిలీపట్నంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన కళ్యాణ మహోత్సవం పూజల్లో పాల్గొని వేద పండితుల ఆశీర్వచనం తీసుకొని భక్తులకు



శుభాకాంక్షలు తెలియజేసి ఓట్లు అభ్యర్థిస్తున్న మచిలీపట్నం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ మతీన్, పిసిసి డెలిగేట్లు కోక ఫణి భూషణ్, నల్లబోలు కుమారి, పేరు శెట్టి నాగరాజు, రిజ్వాన్, తేజ హైదర్ శామ్యూల్, విజయ్ సాగర్, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహి చంద్రబాబు...

**-వైసిపి ప్రభుత్వం లో ఎస్సీలకు సముచితస్థానం**

**-జగ్గయ్యపేటలో ఎస్సీల ఆత్మీయ సమావేశం**

జగ్గయ్యపేట, ఏప్రిల్,17, మేజర్ న్యూస్‌బీ పట్టణం లోని ఎస్ జి ఎస్ కళాశాల లో వైయస్సార్సీపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను అధ్యక్షతన నియోజకవర్గ ఎస్సీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బాపట్ల ఎంపీ నందిగామ సురేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ జగనన్న



పాలనలోనే ఎస్సీలు అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందున్నారన్నారు. గత కొన్ని తరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు పార్టీల జెండాలు మోసేవారని, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎస్సీలకు సముచిత స్థానం ఇచ్చారన్నారు. చంద్రబాబు నాయుడుకి పేదవారి పిల్లలు ఇంగ్లీష్ మీడియంలో చదవటం ఇష్టం ఉండదని, జగనన్న రాష్ట్రంలో ఇంగ్లీష్ మీడియా ని ప్రవేశపెడితే వ్యతిరేకించాడని, ఆయన మనవడు మాత్రం



దేవాన్ష్ మాత్రం ఐదు భాషలలో చదువుకోవచ్చా అని నిలదీశారు. 14 సంవత్స రాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ప్రజల కోసం ఏ ఒక్క మంచి పని అయినా చేశారా అని నిలదీశారు. మంచి చేసే జగనన్నకు ప్రజలందరూ అండగా ఉండాలని ఎంపీ గా కేసినేని నానిని ఎమ్మెల్యేగా ఉదయభాను భారీ మెజారిటీతో గెలుపించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎస్సీలుగా ఎవరైనా పుట్టాలని కోరుకుంటారని వారిని అవమానిం చాడని, తాను అధికారంలో ఉన్నప్పుడు పేదవారిని పట్టించుకోకుండా ఇప్పుడు పేదవారిపై ప్రేమ వలకపోస్తున్నాడని చంద్రబాబు మాటలు ఎవరు నమ్మొద్దు అన్నారు. జగనన్న పేదలను అక్కున చేర్చుకొని నా ఎస్టీ నా బీసీ నా మైనార్టీ అంటూ వారికి అండగా ఉన్నారన్నారు. వైసిపి పార్టీ దళితుల పార్టీ అని ఉదయభాను అన్నారు. రానున్న ఎన్నికల్లో దళితులందరూ వైసీపీకి అండగా నిలవాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు మాట్లాడుతూ జగనన్న దళితులను ఆర్థికంగా రాజకీయంగా సామాజి కంగా అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పి స్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో విమలాబాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను, యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు, రాష్ట్ర నెడ్ క్రాప్ చైర్మన్ వేల్పుల రవికుమార్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, ఎంపీపీ మార్కంపూడి గాంధీ, పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మావతి, దుర్గగుడి డైరెక్టర్ అల్లూరి కృష్ణవేణి, వత్సవాయి జడ్పిటిసి ఎస్ పొంగు దేవమని, పెనుగంచిప్రోలు మండల పార్టీ



అధ్యక్షులు కనకపుడి భాస్కరరావు, సచివాలయ కన్వీనర్ కన్నెమాల శ్యాముల్, ఎస్సీ నాయకులు చెరుకుమల్లి రాంబాబు, మాతంగి వెంకటేశ్వర్లు, బూడిద నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బుధవారం సందర్శించారు.



పోలింగ్ అనంతరం ఆయా నియోజకవర్గాల నుండి ఈవీఎంలు కృష్ణా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రానికి తరలించి, కౌంటింగ్ కేంద్రంలో ఆయా సెగ్మెంట్ల వారీగా కేటాయించిన స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచే వరకు ఏర్పాటు చేయవలసిన మార్గాలు, ఈవీఎంల రిసెప్షన్ కేంద్రాల ప్రదేశాలు కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

పోలింగ్ అనంతరం కౌంటింగ్ కేంద్రానికి ఈవీఎంలు పోలింగ్ సిబ్బందితో వచ్చే వాహనాలకు పార్కింగ్ ప్రదేశాలు చదును చేసే పనులు కలెక్టర్ పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశాలు రోలర్ లతో పటిష్టం చేయించాలని సూచించారు. కృష్ణ విశ్వవిద్యాలయ భవనాలకు నలువైపులా వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములకు ఏర్పరచిన మార్గాలకు ఆయా వాహనాలు చేరేలా మార్గాలు చదును చేయాలన్నారు. నియోజకవర్గాల వారీగా మార్గ సూచికలు (సైనేజ్ బోర్డులు) ఏర్పాటు చేయాలన్నారు. విశ్వవిద్యాలయం ప్రాంగణం చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ పనులు వేగవంతం చేయాలని విశ్వవిద్యాలయ అధికారులకు సూచించారు. డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, సర్వే ఏడి మనీషా త్రిపాఠి, పిఆర్ ఈఈ శ్రీనివాసరావు, కృష్ణ విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ సుందర కృష్ణ, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# శ్రీరామనవమి పర్వదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొడాలి నాని

**– రామరాజ్యాన్ని జ్ఞప్తికి తెచ్చేలా రాష్ట్రంలో సీఎం జగన్ పాలన**

గుడివాడ, మేజర్ న్యూస్: గుడివాడ పట్టణంలో జరిగిన శ్రీరామనవమి పర్వదిన వేడుకల్లో ఎమ్మెల్యే కొడాలి నాని బుధవారం పాల్గొన్నారు. ముందుగా వాసవి చౌక్ వద్దగల శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో జరిగిన శ్రీరామనవమి వేడుకలు శ్రీ సీతారాముల కల్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే కొడాలి నాని పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానికు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా, పట్టణ వైశ్య సంఘ అధ్యక్షుడు జవ్వాజి గంగరాజు, దేవస్థాన కమిటీ పెద్దలు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే నానీకి గౌరవ సత్కారం చేశారు. అనంతరం శ్రీరాంపురంలోని వెలమ సంక్షేమ సంఘ



భవనంలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లోనూ ఎమ్మెల్యే



పాల్గొన్నారు. అనంతరం గుడివాడ వెలమ సంఘ అధ్యక్షుడు గంట, సంఘ పెద్దలు ఎమ్మెల్యే కి గౌరవ సత్కారం చేశారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో, రాష్ట్రానికి, ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజారంజక పాలన చేసిన గొప్ప ప్రజాస్వామికవాది రాముడన్నారు. రామరాజ్యాన్ని జ్ఞప్తికి తెచ్చేలా రాష్ట్రంలో సీఎం జగన్ పాలన సాగుతుందన్నారు. శ్రీరామనవమి పర్వదిన వేడుకల్లో పలువురు వైశ్య సంఘాల పెద్దలు, వెలమ సంక్షేమ సంఘ పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### వైయస్సార్ కాలనీ

# శ్రీరామ నవమి వేడుకల్లో వసంత కృష్ణ ప్రసాద్

విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :మైలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బి జె పి ఉమ్మడి అభ్యర్థి  శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోమ్మసాని సుబ్బారావు , జనసేన పార్టీ అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ (గాంధీ),



స్థానిక నాయకులతో కలిసి బుధవారం నాడు శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధి జక్కంపూడి గ్రామ శివారు,వైయస్సార్ కాలనీలో పలు చోట్ల ఏర్పాటుచేసిన కళ్యామ వేడుకలో పాల్గొన్ని, స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా కాలనీలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించిన అనంతరం,అన్నదాన కార్యక్రమం లో పాల్గొని, భక్తులకు అన్నదానం నిర్వహించారు.

# కళ్యాణమహోత్సవంలో జిల్లా ఎస్పీ

ఫోటోరైటప్: 17ఎంటిఎం2,3

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతా రాముల వారి కళ్యాణ మహోత్సవం నందు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి దంపతులు, అడిషనల్ ఎస్పి అడ్మిన్ జి వెంకటేశ్వరరావు దంపతుల శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ను ఘనంగా



నిర్వహించారు. సీతారాముల మహోత్సవం కార్యక్రమాన్ని వీక్షించడానికి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ కల్యాణ మండపం నందు పోలీసు అధికారులు, పోలీసు రామాలయం కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని సీతారాముల వివాహ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు సకల శుభాలు కలగాలని, కుటుంబ సభ్యులంతా ఆయురారోగ్యాలతో, సుఖసౌఖ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని కృష్ణాజిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

